بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 31.01.2020 (Telugu)**

## ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప అనుచరులైన
## హజ్రత్ అబూతల్హా (రజి) సద్గుణముల విశ్వాసభరిత ప్రస్తావన

*హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 31.03.2020 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనా నంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. నేడు నేను ప్రస్తావించనున్న అనుచరుని పేరు హ్రజత్ అబూతల్హా రజి. హ్రజత్ అబూతల్హా రజి. అసలు పేరు జైద్. వీరు అన్సార్ తెగ ఖ్రజజ్‌నకు చెందినవారు. వీరు ఆ తెగకు నాయకునిగా వుండిరి. వీరు తమ ఉర్ఫ్ అబూతల్హా రజి. పేరుతో ఎక్కువ ప్రసిద్ధి చెందిరి. హ్రజత్ అబూతల్హా రజి. బైఅతె అఖ్బా సానియా సందర్భమున ఆఁహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హస్తమున బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి. వీరు యుద్ధములన్నిటిలో ఆఁహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొను అనుగ్రహము పొందిరి. హ్రజత్ అబూతల్హా రజి. గోధుమ రంగు, మధ్యస్తు ఎత్తు కలిగి వుండిరి. వారెన్నడును తలకు గాని, గడ్డానికి గాని రంగు వేసుకోలేదు. హ్రజత్ అనస్ రజి. హ్రజత్ అబూతల్హా రజి. కు రబీబ్ అగుదరు. అనగా వారి భార్య మొదటి భర్తకు పుట్టిరి. హ్రజత్ ఉమ్మె సులైమ్ రజి మొదటి భర్త పేరు మాలిక్ బిన్ నజర్ కాగా వారు మృతి చెందిన తర్వాత హ్రజత్ అబూతల్హా రజి. తో వారి వివాహమయ్యెను. వారికి అబ్దుల్లాహ్, ఉమైర్ సంతానము కలిగెను. హ్రజత్ అనస్ రజి. ఇట్లనిరి. హ్రజత్ ఉమ్మె సులైమ్‌నకు వివాహ సందేశము హ్రజత్ అబూతల్హా రజి. పంపిరి. అల్లాహ్ ప్రమాణముగా! మీ లాంటి వ్యక్తి వివాహ సందేశమును నేను తిరస్కరించ లేను. కాని మీరు అన్యారాధకులు కాగా నేను ఇస్లాంలో చేరినాను. కావున మీతో వివాహమాడుట నాకు ధర్మబద్ధము కాదు. మీరు ఇస్లాం స్వీకరించినచో ఇదే నా మెహెర్ (శుల్కము) అగును. ఇది తప్ప నేను మరేమి అడగనని ఉమ్మె సులైమ్ రజి. సమాధానమిచ్చిరి. కావున అనంతరం హ్రజత్ అబూతల్హా రజి. ఇస్లాంలో చేరిరి. ఇదే వారి మెహెర్‌గా భావించబడెను. హ్రజత్ సాబిత్ రజియల్లాహు అన్హు ఇట్లనేవారు. ఉమ్మె సులైమ్ మాదిరిగా ఒక స్త్రీ మెహెర్ ఇంత గౌరవప్రదంగా వున్నట్లు నేనింతకు ఏ స్త్రీ గురించి వినలేదు.

హ్రజత్ అబూ తల్హా రజి. ఇట్లనిరి. బదర్ యుద్ధము రోజున ఆఁహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖురైష్‌లోని 24 నాయకుల గురించి ఆదేశించినందున వారిని ఒక పాడుబడిన బావిలో పడవేయబడెను. వారు సల్లం ఏదైనా తెగపై విజయము సాధించినప్పుడు అక్కడ మూడు రాత్రులు విడిది చేసేవారు. ఇదే విధంగా బదర్‌లో విడిది చేసిరి. మూడవ రోజు గడిచిన తర్వాత వారు సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడి నుండి బయలే దేరిరి. అనుచరులు కూడ వారి వెంట బయలు దేరిరి. వారేదో ఉద్దేశ్యముతో బయలు దేరినారని మేము భావించితిమి. ఆ 24 నాయకులను పడవేసిన అదే పాటుబడిన బావి వద్దకు వారు చేరుకొని కొసకు నిబలడిరి. అది పూడ్చ బడెను. వారు వారి పేర్లు, వారి తండ్రుల పేర్లు పలుకుచు ఓ ఫలానా వ్యక్తి కుమారుడా! ఓ ఫలానా వ్యక్తి కుమారుడా! అని పిలిచిరి. మీరు అల్లాహ్, అతని ప్రవక్తకు విధేయులైనచో మీకు ఇప్పుడు సంతోషము కలుగెడిది. ఎందుకనగా మా అల్లాహ్ మాతో చేసిన వాగ్దానమును మేము నిజమైనట్లు పొందితిమి. మీ దేవుడు మీతో చేసిన వాగ్దానమును మీరు నిజమైనట్లు పొందితిరా? హ్రజత్ ఉమర్ ఇట్లనిరని అబూ తల్హా రజి. చెప్పే వారు. ప్రాణాలు కోల్పోయిన ఈ శవములతో మీరేమి మాట్లాడుచున్నారు? రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఎవరి హస్తములో ముహమ్మద్ ప్రాణమున్నతో అతని ప్రమాణముగా మీరు వీరి కంటే ఎక్కువ నా మాటలు వినడం లేదు. అనగా వారి దుర్భర అంతము ఇలా ఇయినదని అల్లాహ్ తఆలా వారికి వినిపించుచున్నాడు.

హ్రజత్ అనస్ రజి ఇట్లనిరి. ఉహద్ యుద్ధము సంభవించినప్పుడు ప్రజలు ఓటమి చెంది నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నుండి దూరమైరి. హ్రజత్ అబూతల్హా రజి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం

ముందట నిలబడిరి. హజ్రత్ అబూతల్హా రజి. చాలా గట్టిగా ధనుస్సు లాగి బాణము వదిలేవారు. వారు ఆ రోజు రెండు లేదా మూడు ధనుస్సులను విరగ్గొట్టిరి. తూణిరము (తిర్కష్) తో ఎవరైనా అక్కడి నుండి వెల్తున్నచో హజ్రత్ అబూ తల్హా రజి.కు ఇవ్వమని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనేవారు. హజ్రత్ అనస్ రిజ. ఇట్లనేవారు. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తలెత్తి ప్రజలను చూసినప్పుడు హజ్రత్ అబూతల్హా రజి. ఇట్లనేవారు. నా తల్లిదండ్రులు మీ కొరకు త్యాగమగు దురు గాక! మీరు తలెత్తి చూడకండి. లేనిచో ఏదో ఒక బాణము వచ్చి మీకు తగిలే అవకాశముంది. నా యద మీ యదకు ఇడ్డుగా వున్నది. హజ్రత్ అబూతల్హా రజి. చాలా మంచి విల్లుకారులు. వారు బాణము విసిరినప్పుడు నబీ సల్లల్లాహు అలైహి వసల్లం వంగి ఆ బాణము ఎక్కడ పడినదో చేసేవారని బుఖారిలో వ్రాసి వుంది.

ఉహద్ యుద్ధము సందర్భమున హజ్రత్ అబూతల్హా రజి. ఈ పద్యము చదివేవారు.

وجهی لوجهك الوقاء ونفسی لنفسك الفداء

అనగా మీ ముఖమును రక్షించుటకు నా ముఖమున్నది. మీ ప్రాణమును రక్షించుటకు నా ప్రాణము అర్పిస్తున్నాను.

హజ్రత్ అనస్ రజి ఇట్లనేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా వచ్చినప్పుడు వారికి సేవకులు ఎవరు లేకుండెను. హజ్రత్ అబూతల్హా రజి. నా చెయ్యి పట్టుకొని, నన్ను తీసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్తా! అనస్ చాలా మంచి బుద్ధిమంతుడు. ఇతడు మీకు సేవలందించును. హజ్రత్ అనస్ రజి. ఇట్లనేవారు. నేను ప్రయాణములో కూడ వారికి సేవలందించాను. ఇంట్లో వుండగా కూడ వారికి సేవలందించాను. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి. ఇట్లనేవారు. మేము నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం దగ్గర వుండగా మక్కా-మదీనాకు మధ్యలో వున్న అస్ఫాన్ ప్రాంతము నుండి వారు సల్లం తిరిగి వచ్చిరి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఒంటెపై కూర్చొని వుండిరి. వారు హుయ్యి కుమార్తె సఫ్యాను తమ వెనుక కూర్చొనబెట్టుకొనిరి. వారి ఒంటె తట్టు తగిలినందున వారిద్దరు క్రింద పడిరి. ఈ సంఘటనను చూచిన హజ్రత్ అబూతల్హా రజి. తక్షణమే తమ ఒంటె నుండి దూకి యా రసూలల్లాహ్! నేను మీ కొరకు నేను త్యాగమగుదును గాక! అనిరి. ముందుగా స్త్రీలను రక్షించమని వారు సల్లం ఆదేశించిరి. హజ్రత్ అబూ తల్హా రజి. ఇద్దరి సవారీని లేపిరి. కావున వారు మరల స్వారి అయిరి. అప్పుడు మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా చేరుకునేంత వరకు చుట్టు రక్షణగా వుంటిమి.

హజ్రత్ అనస్ రజి ఇట్లు తెలిపిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్‌పై దాడి చేసిరి. మేము దానికి సమీపములో చేరుకొని ఇంకా చీకటి వుండగానే ఫజ్ర్ నమాజు సలిపితిమి. అనంతరం నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం స్వారి ఎక్కిరి. అప్పుడు హజ్రత్ అబూతల్హా రజి. కూడ స్వారి అయిరి. నేను వారి వెనుక కూర్చొని వుంటిని.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి. ఇట్లు తెలిపిరి. హునైన్ రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మీలో ఏ అవిశ్వాసిని ఒకరు హతమార్చునో ఆ అవిశ్వాసుని ధనము, సామాగ్రి అతనికే లభించును. ఆ రోజు హజ్రత్ అబూ తల్హా రజి. 20 మంది అవిశ్వాసులను హతమార్చిరి. వారి సామాగ్రి కూడ తీసుకొనిరి. హజ్రత్ ఉమ్మె సులైమ్ వద్ద హజ్రత్ అబూతల్హా రజి. ఒక కత్తిని చూచిరి. ఇదేమిటని వారు ఆమెను ప్రశ్నించగా వారిట్లు బదులిచ్చిరి. అల్లాహ్ ప్రమాణము ఎవడైనా అవిశ్వాసి నా దగ్గరకు వచ్చినచో దీనితో అతని కడుపు చీల్చాలని నేను సంకల్పించితిని. హజ్రత్ అబూతల్హా రజి. ఈ విషయము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిపిరి.

హజ్రత్ అనస్ రజి. ఇట్లు తెలిపిరి. నబీ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. హజ్రత్ అబూ తల్హా రజి. ధ్వని మొత్తం సైన్యములో అధికముగా వినిపించేది. మరికొన్ని కథనములలో వంద మంది లేక వెయ్యి మంది అని కూడ ప్రస్తావన గలదు. అనగా వారి ధ్వని చాలా లాషి (అధికము)గా యుండెడిది. హజ్రత్ అబూతల్హా రజి. హిజ్రి 34వ సంIIలో మదీనాలో మృతి చెందిరి. హజ్రత్ ఉస్మాన్ రజి. వారి జనాజ నమాజ్ చదివించిరి. అప్పుడు వారి వయసు 70 సంIIలుండెను. బస్ర వాసుల దృష్టిలో వారొక సముద్ర ప్రయాణములో మృతి చెందిరి. కావున ఒక ద్వీపములో వారు సమాధి చేయబడిరి.

హజ్రత్ అనస్ ఇట్లు తెలిపిరి. నబీ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితములో హజ్రత్ అబూతల్హా రజి

జిహాద్ వలన బలహీనత కలగకూడదని అదనపు ఉప వాసములుండేవారు కాదు. హ(జత్ అనస్ ఇంకా ఇట్లు తెలిపిరి. నబీ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తర్వాత ఫితర్ లేదా అజ్‌హా పండుగలు తప్ప మిగతా రోజులు వారు ఉపవాసములుండేవారు. అనగా తర్వాత క్రమం తప్పకుండా వారు ఉపవాసములుండేవారు.

హ(జత్ అబూతల్హా రజి. ఆతిథ్య సంఘటన ఒకటి ఇట్లు గలదు. హ(జత్ అబూహురైరహ్ రజి. ఇట్లు తెలిపిరి. ఒక వ్యక్తి నబీ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చెను. ఈ అతిథికి ఎవరు భోజనము పెట్టునని నబీ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించిరి. హ(జత్ తల్హా రజి. అతనిని తమ వెంట తీసుకొని వెళ్ళిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతిథికి అన్ని విధాలా మర్యాదలు చేయమని తమ భార్యకు చెప్పిరి. మన దగ్గరు ఏమియును లేదు. మన దగ్గర వున్న ఆహారము నా పిల్లలకు అతి కష్టముగా పూర్తి అగునని వారి భార్య సమాధానమిచ్చెను. పిల్లలను ఆకలితోనే పడుకోబెట్టమని తల్హా రజి. సమాధాన మిచ్చిరి. కావున ఆమె ఆహారము సిద్ధము చేసి, దీపము వెలిగించెను. తమ పిల్లలను ఆకలితోనే పడు కోబట్టెను. అనంతరం ఆమె లేచి దీపమును చక్కదిద్దే సాకుతో దానిని చల్లార్చెను. తామిద్దరు భోజనము చేస్తున్నట్లు ఆ అతిథి భావించు విధంగా వారు చప్పుడు చేసిరి. కాని వారిద్దరు సైతం ఆకలితో నిద్రించిరి. తల్హా రజి. ఉదయం రసూలు ల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చిరి. నేటి రాత్రి మీ ఆతిథ్యము పట్ల అల్లాహ్ తఆలా కూడ హాస్యించె నని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. మీరిద్దరి సత్కర్మపై అల్లాహ్ తఆలా ఆనందించి ఈ దైవవాణి అందించెను.

وَيُؤْثِرُوْنَ عَلٰٓى اَنْفُسِهِمْ وَلَوْ كَانَ بِهِمْ خَصَاصَةٌ ۗ وَمَنْ يُّوْقَ
شُحَّ نَفْسِهٖ فَاُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ

అనగా వారు తమకు ఇబ్బంది కలిగినను తమ ప్రాణము లపై ఇతరులకు ప్రాధాన్యతనిత్తురు. లోభితనము నుండి దూరముంచబడిన వారే సఫలమగుదురు.

హ(జత్ అనస్ రజి. ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సారి తమ కేశములు కత్తిరించుకున్నప్పుడు మొదటి సారిగా హ(జత్ అబూతల్హా రజి. వారి కేశములను కొన్నిటిని భక్తితో తీసుకొనిరి. హ(జత్ అనస్ రజి. ఇట్లనిరి. హ(జత్ తల్హా రజి. మదీనాలో అందరి కంటే ఎక్కువ తోటలు కలిగి వుండిరి. వారికి అన్నిటి కంటే ఎక్కువ మస్‌జిద్ ముందట వున్నటువంటి బీరహా నామము గల తోట ఇష్టముండెను. అందులోకి నబీ సల్లల్లాహు అలైహి వసల్లం అప్పుడప్పుడు వచ్చి పోయేవారు. దానిలో వున్న పరిశుభ్రమైన నీటిని వారు సేవించే వారు. హ(జత్ అనస్ రజి. ఇట్లనే వారు. ఈ సూక్తి لَنْ تَنَالُوا الْبِرَّ حَتّٰى تُنْفِقُوْا مِمَّا تُحِبُّوْنَ అనగా మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించు నంత వరకు అవతరించినప్పుడు హ(జత్ అబూతల్హా రజి. నిలబడి ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! నా ఆస్తిలో నాకు అత్యంత ప్రీతికరమైనది బీరహా తోట. కావున దానిని నేనిప్పుడు దానము చేయుటకు సిద్ధముగా వున్నాను. అల్లాహ్ తఆలా దానిని స్వీకరించును, అది నిధిగా పనికి వచ్చునని నేను ఆశిస్తున్నాను. కావున అల్లాహ్ తఆలా తెలిపిన అనగా మీకు తోచిన విధంగా దానిని ఎక్కడైనా ఖర్చు చేయండి. బదులుగా వారిట్లనిరి. చాలా మంచిది. ఇది లాభించు ధనము. సదా వుండునట్టి ధనము. నువ్వు చెప్పినది నేను విన్నాను. కావున నువ్వు నీ సమీప బంధువులలో దీనిని పంచిపట్టవలెనని నేను భావిస్తున్నాను. అబూతల్హా రజి. హుజూర్ సల్లం ఆదేశము మేరకు ఆ తోటను తమ సమీప. చిన్నాన పిల్లలలో దానిని పంచి పెట్టిరి. హ(జత్ అబూతల్హా రజి. నకు మరో సత్కారము కూడ లభించినది. అనగా ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము మేరకు వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఒక కుమార్తె మృతి చెందగా ఆమెను సమాధి చేయుటకు సమాధిలో దిగి కుమార్తె పవిత్ర దేహమును సమాధిలో దంచిరి.

హ(జత్ అనస్ బిన్ మాలిక్ రజి. ఇట్లనిరి. అబూతల్హా రజి. కుమారుడు అబ్దుల్లాహ్ జన్మించినప్పుడు వారికి తల్లి తరపున సోదరుడగును. నేను అతనిని తీసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరితిని. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ పై పంచె కప్పుకొని తమ ఒంటెకు గుర్తులు పెట్టుచుంటిరి. నీ దగ్గర ఖర్జూరములున్నవా? అని వారు నన్ను అడిగితిరి. అవునని నేను వేడుకొంటిని. నేను కొన్ని ఖర్జూరములు వారికి అందించితిని. వాటిని వారు తమ నోట్లో వేసుకొని వాటిని గట్టిగా నమిలిన తర్వాత వాటిని బాలుని నోరు తెరిచి అతని నోట్లో వేసిరి. బాలుడు వాటిని పీల్చడం మొదలు పెట్టెను. అప్పుడు రసూలుల్లాహ్

సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అన్సార్‌కు ఖర్జూరము లు చాలా ఇష్టమున్నవి. అనగా ఖర్జూరములు బాలునికి కూడ నచ్చినవి. అతని పేరు అబ్దుల్లాహ్ అని వారు నామకరణం చేసిరి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ఇట్లనిరి. హదీసులలో ఒక స్త్రీ అనుచరురాలి కథనము గలదు. (ఇది ఉమ్మె సులైమ్ గారిదే) రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆమె భర్త అబూతల్హా కు ఒక ఇస్లామీ సేవ కార్యక్రమము కొరకు పంపిరి. వారి కుమారుడు అనారోగ్యముతో వుండెను. ఆ అనుచరులు ప్రయాణములో వుండగానే వారి బాలుడు మృతి చెందెను. వారు తిరిగి వచ్చినప్పుడు తల్లి బాలుని మృతదేహంపై గుడ్డ కప్పి వేసెను. ఆమె స్నానం చేసి, అత్తరు రుద్దుకొనెను. చాలా ఉత్సాహముతో తమ భర్తకు స్వాగతం పలికెను. వారు రాగానే బాలుని పరిస్థితి గురించి ప్రశ్నించిరి. చాలా ప్రశాంతంగా వున్నాడని ఆమె సమాధానిమచ్చెను. కావున వారు భోజనము చేసిన భార్యాభర్తలు ప్రత్యేకంగా కలుసుకొనిరి. అనంతరం వారి సతీమణి వారితో ఇట్లడిగెను. నేను మీతో ఒక విషయము అడగదలచితిని. సరే అని భర్త అనెను. భార్య ఇట్లడిగెను. ఒక వ్యక్తి తన న్యాసము ఒకరి వద్ద పెట్టి కొంత కాలము తర్వాత తిరిగి తీసుకోదలచినచో అతనికి తిరిగి ఇవ్వవలె నా లేదా? ఒకరి న్యాసము తిరిగి ఇవ్వని అవివేకుడు ఎవడుండునని భర్త సమాధానమిచ్చెను. నేను న్యాసము తిరిగి ఇస్తున్నానని అతనికి కనీసం బాధైనా కలుగ వచ్చునని భార్య అనెను. ఆ వస్తువు అతనిది కానప్పుడు దానిని తిరిగి ఇచ్చుటలో అతనికి బాధ ఎందుకు కలుగు నని భర్త అనెను. అప్పుడు భార్య ఇట్లనెను. అల్లాహ్ తఆలా న్యాసమైన మన బాలున్ని అల్లాహ్ తఆలా మనతో తిరిగి తీసుకొనెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అప్పటి స్త్రీలలో ఇటువంటి ధైర్యముండెడిది. ప్రాణమిచ్చుట ఒక విశ్వాసికి భారమైన విషయము కానేకాదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ వలన అల్లాహ్ తఆలా వారిని ఎంతానో సత్కరించెను. అన్సార్‌లోని ఒక వ్యక్తి కథనము ప్రకారము హజ్రత్ అబూ తల్హా రజి. కు తర్వాత తొమ్మండు గురు పిల్లలు జన్మించిరి. వారందరు పవిత్ర ఖుర్ఆన్ ఖారీలుగా పేరు గాంచిరి.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ఇట్లనిరి. నేను హజ్రత్ అబూతల్హా రజి. అన్సారి, హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ అల్‌జర్రాహ్, హజ్రత్ ఉబై బిన్ కాబ్‌నకు మద్యము పోస్తుంటిని. ఇంతలోనే ఒక వ్యక్తి మద్యము నిషేధించ బడెనని ప్రకటించెను. హజ్రత్ అబూతల్హా రజి. అతని మాట వినగానే ఇట్లనిరి. ఓ అనస్! ఈ కుండలను పగుల గొట్టుము. నేను ఆ కుండల క్రింద భాగమున రాయి కొట్టి వాటిని పగులగొట్టితినని హజ్రత్ అనస్ అనిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఒక మృతిని గురించి ప్రస్తావించి వారి జనాజ నమాజ్ కూడ చదివింతును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులైన హజ్రత్ మియాఁ నూర్ ముహమ్మద్ గారి కుమారులు గౌ॥ బాబూ ముహమ్మద్ లతీఫ్ గారు అమృత్సరి 26 జనవరి 2020 తేదీన రబ్వాలో 90 సం॥ల వయసులో మృతి చెందిరి. اناللهواناالیہراجعون అల్లాహ్ తఆలా వారిని క్షమించి కరుణించుగాక! వారి స్థాయి అంతస్థుల ను పెంచుగాక! వారి సంతానము కూడ వారి సత్కర్మల ను కొనసాగించు గాక!

*(Summary: Office Nashr-o-Isha'at, ranslation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |